# భిన్నాభిప్రాయాలు

"దేవి"

కాలేజీ ప్రాంగణములో విద్యార్థుల కోలాహలము విపరీతంగా యున్నది. ఆ రోజు కాలేజీకి సెలవు లారంభము. కొన్ని సంవత్సరాలు కలసి మెలగిన సహపాఠకులు విడిపోయే కష్టసమయం. రామం, రఘుపతి, బి.ఏ., పరీక్షలు వ్రాశారు. పార్కులో చిన్న తిన్నెమీద కూర్చుని వారు ప్రొద్దుబోయ్యే దాకా ఆ కబురు, యీ కబురు జెప్పుకో మొదలెట్టారు.

"రఘూ, ఫస్టుక్లాసు నీకు తప్పదంటున్నారోయ్"

"అంటున్నానోయ్, అనరాదు... నీ స్నేహితుని గొప్పతనము జూడను అందరికి రంగద్దాలు లేవు రామూ. తృటిలో గడచి పోయినదోయి విద్యార్థి జీవితము."

"ముందు ప్లానేమిటో చెప్పినావుగావు"

"ఏ మున్నది? మనముందు కొన్ని తరాలు, మన వెనుక మరికొన్ని తరాలు కుఱ్ఱాళ్ల ప్లానులులాగే. ఏ వుద్యోగము వెలగ బెడదామనో, సంఘసేవ జేద్దామనో, ఆదర్శ ప్రభుత్వము నెలకొల్పుదామనో అనుకుంటాము. సంసార బాధ్యత యిప్పుడిప్పుడే వద్దనుకుంటాము కాని, మన పెద్ద వారున్నారుగా అన్ని వూహాలను తల క్రిందులు జేయను!"

"పెళ్లి జేసుకోబోతున్నా వన్న మాట! మన జీవితాలలో అదొక రొటీనేగా. మరి సంపాదన విషయ మేమిటి? సంబంధ మేమైన నిశ్చయమైనదా?"

"సంపాదన విషయమై మా వారింకా యేమి తేల్చలేదు. సంబంధము మట్టుకు నిశ్చయించారు. ఇప్పుడు చూడడ మేమిటి. నేను పన్నిండేండ్ల వయస్సు వాడుగా నున్నప్పటి నుంచి వారు జూస్తునే యున్నారు. ఇప్పటికి బేరము కుదిరింది. అంటే, నిశ్చయమైనది.

"ఎవరా బాలిక?"

"వేలు విడిచిన మేనమామ కూతురు. చూపులకు బాగానే యుంటుందట. ఇచ్చే కట్నం మా నాన్న, అమ్మలను ఒక సిబ్బెలో బెట్టి సరి తూచవచ్చు. మరి నీ విషయ మేమిటి?

"ఏమి లేదు"

"ఏమి లేదేమిటోయ్. మీవారు నీకే దివ్య సుందరిని జూచినారు?"

"మా అనే వారు లేరు గాబట్టి సుందరిని యెన్నుకునే భాగ్యం నాకే దక్కింది"

"ఇక నేం. ఏ చక్కని తారనో, ఏ కాలేజి బ్యూటీనో అన్వేషించు"

"బ్యూటీయో గాదో చెప్పలేను గాని నా సహపాఠి తల్లి దండ్రులనే ఆమె నిమ్మని అడుగబోతున్నా"

"ఎవరు రామం?"

"సుభద్ర"

"మన సుభద్రే?"

"మన సుభద్రేమిటిరా నీ తలకాయ! మనక్లాసుమేటు సుభద్ర"

"అదే, అదేలే నాభావము గూడాను. కాని చూస్తు, జూస్తు నీ బ్రదుకులో యెందుకురా నీళ్లు బోసుకుంటావు?"

"ఒహో నీవు ఆ చాంధసపు స్కూలుకు జెందిన వాడవంటోయ్! ఇలా వాదించడము మనలో ఒక అలవాటై పోయినట్లున్నది. సుభద్రను జేసుకొని మీ అభిప్రాయాలెంత వరకు సత్యమో తేల్చుకోవాలి. మనపెద్దవారు జేసేది మాత్రం యింతకన్న హెచ్చేమిటో నాకు తెలియదు. పెళ్లి చూపులకు బోయే వరకు కాబోయే కోడలి ముక్కు, ముఖం అత్త మామలకు తెలియదు. వాళ్లు వీళ్లు జెప్పిన మాటలను బట్టి వంశ మర్యాద, తల్లిదండ్రుల పద్ధతులు తెలిసికొని, అట్టి వుత్తమ దంపతులకు జన్మించిన బిడ్డ అక్షరాల వారివలెనే సుగుణ సంపన్నురాలయి యుంటుందని తీర్మానించుతారు. ఇక ఆ అమ్మాయి గుణ గణములలో హెచ్చు

తక్కువలుంటే అది చేసుకోనేవాడి అదృష్టము నాలుగు సంవత్సరాలనుంచి ఒకే కాలేజిలో చదివిన యువతిని సహచరిగా యేరుకోవడములో నేనే మనవారి కన్నా ఒక మెట్టు మెరుగనిపించుకుంటాను, ఏమంటావ్ ?"

"ఏమనేది ? నీ ఖర్మ కాలిపోయి నీకాబుద్ధి బుట్టింది గాని! అంత పెద్ద చదువుల వారు కొంప కాచి పెట్టుకొని యుంటారటరా ? మీ నాన్న సంపాదించిన మూడెకరాలు డాబా వొక్క యేడాదిలో పూర్తి జేసుకుంటావు. నీ జీతపురాళ్లు ఆమె సరదాలకేమూలకు ?"

"సుభద్ర యేనాడూ అట్టహాసంగా డ్రస్సు జేసికోవడము గూడనే జూడలేదు. పెళ్లి జేసుకుంటూనే సహజమైన ఆమె గుణాలు ఒక్కమారు మారిపోతాయని నేను నమ్మను."

"రామూ, మనసెట్టు మాబాగా కుదిరినదోయ్. నేనేమొ కట్నాల కన్నెను జేసుకుంటున్నా. నీవేమో విద్యాధికురాలి విభుడవౌతావు. మోహన్ సునీతిని చేసుకుంటాడట. వాళ్లిద్దరు కలిసి సంఘాన్ని వుద్ధరిస్తారట"

"సునీతి యెవరోయ్"

"మధుసూదనరావుగారి యేకైక పుత్రిక. ఆ అమ్మాయి క్వీన్‌మేరి కళాశాలలో బి. యస్. సి చదివినది. చూడాలి మన ముగ్గురి జీవితాల భవిష్యత్తు!"

రామం కలెక్టరాఫీసులో గుమస్తా, చీకటి బజారులో నేను వ్యాపారం జేయరాలేదు నాదంతా వెలుతురు బజారే నంటూ రఘూ, "యేదోయ్ నీ లెక్కలు జూపు" అంటూ మోహన్ ఒకే వూరిలో జీవించుచున్నారు. ఇళ్లు దొరకని యీ రోజుల్లో ముగ్గురొకే చోట నివసించు చున్నారనుట వూహాతీతము. ఊరు మూడు చివరలా ముగ్గురున్నారు.

(సశేషం)

(30వ పేజి తరువాయి)

కొద్ది రోజులకు ఆమెవళ్లు నయమవుతుంది. భర్తవచ్చి తీసుకొని పోతాడు. నడుములు కదుములు కట్టేట్లు ఊగులాడుతూ పోతున్న బండిలో ప్రయాణంచేస్తూ ఆమె అనుకొంటుంది "యీ బండీ నా బతుకులాగా యీడ్చుకొంటు పోతుంది." పిల్లవాడికి పాలిస్తూ మగతగా తన చిన్న తనపు ఆనందజీవిత స్వప్నాలోకి కెడుతుంది. ఎంతో గొప్పవైన ఆ రోజులు ఆ ఆటనుంచి తన అత్తింటి కాపురమువరకు కళ్ళల్లో వరుసగా నీటితో తిరిగిపోతుంటవి. అత్త స్వప్నాలోకొచ్చి ఆమె భయం కరమొహాన్ని చూచేటప్పటికి భయంతో తనకు తెలీకుండానే నోట్లోంచి చిన్న ఆక్రందన వెలువడుతుంది. దాంతోకూడా పిల్లవాడు కెవ్వుమంటాడు. భర్త అసహ్యంతో "ఏమిటిది! గొడ్డుమాదిరి" అని అంటాడు. ఆమె అవమానంతో తలవంచుకొంటుంది.

అస్తమానమయ్యే సరికి బండి అత్తవారింటికి చేరుకొంటుంది. ఆందోళన జాస్తిఅవుతుంది. మామగారి ఈసడింపు మాటలు అత్త తుపాను వర్షము......బండి వాకిట నిలుస్తుంది.

బండి దిగంగానే ఆమెకుకనిపించింది అత్తగారి ముఖము దాంటో మినుకు మినుకనే ప్రమిదలోని దీపాలవంటి కళ్ళు ఆమె జీవితంలో మరువలేదు.

అత్తగారంటుది—"యిన్ని రోజులు తిష్ట వేశావే! చాల తొందరగా వచ్చావ్ మహా!"—

మరల ఆమె రణరంగం మధ్య కొచ్చింది. అయితే యీ రణరంగంలో నిస్సహాయురాలామె. ఆమెతో ప్రతి ఒక్కరు ఎందుకు యుద్ధానికి తలపడతారో ఆమెకు బోధపడం లేదు. రాజులకు లేళ్ళవేటంటే ఎంతమక్కువో వీళ్ళకు ఆమెతో కలపడటమంటే అంతయిష్టము.

యీ విధంగా భూదేవివలె తనచుట్టు తాను తిరుగుతూ, తన అత్త, మామ, భర్త, ఆ యిల్లు అనబడే ప్రపంచం చుట్టు తిరుగుతూ, "మానవ జీవి నూరేళ్ళు బ్రతుకాలి" అనే శాస్త్రకారుల వాక్యాన్ని దగ్ధంచేస్తూ తన పందొమ్మిదోసంవత్సరాన్నే తీరని వ్యాధులకుగురయి ఆ చీకటి గుహకు ఎరవుతుంది. తప్పదు.

★

# భిన్నాభిప్రాయాలు

"దేవి"

[జరిగిన కథ రామం, రఘుపతి, మోహన్ అను ముగ్గురు సహాధ్యాయులు విద్యానంతరం, రఘుపతి ధనాధికురాలిని, రామం విద్యాధికురాలిని, మోహన్ సంఘ సేవాపరాయిణిని కోరి వివాహం చేసుకుంటారు ముగ్గురు సంసారాలను గూర్చి యిక ముందుచదువుతాం ]

రాము యిల్లు చిన్నది రెండు గదులు శుభ్రముగా అమర్చినవో టేబిలువద్ద గూర్చొని రామం, సుభద్ర ఆఫీసు పని జేస్తున్నారు.

"మంచి పర్సనల్ అసిస్టెంటునే సంపాదించాను సుభద్రా! నాలుగు సంవత్సరాలు దీక్షతో సేవ జేసిన నాకల్లు తక్కువ లాభాన్ని పొందలేదు. రాత్రి పన్నెండైనది. ఈ వ్రాత కోతలలో నీ వెందుకు యిదయిపోతావు?"

"'కార్యేషు దాసి' అన్నారండి పెద్దలు మన భాగ్య దేవత ప్రసాదించిన యీ గుమాస్తాగిరి వరాన్ని యిద్దగము అనుభవించిన నాడే యీనాడు మేముకోరే సమాన హక్కులను బొందినదాన నౌతాను"

"ఇలాంటి హక్కులను గోరితే మా పురుష ప్రపంచం లెక్కకు మించినన్ని బ్రసాదించుటకు సర్వ సంసిద్ధులము దానికేమిగాని నాకొక సంశయ మప్పుడప్పుడు కలుగుతుంది సుమీ!"

"ఏమిటండీ? చెప్పదగినదేనా?

"చదువుకున్న స్త్రీలంతా నీలాగే ప్రవర్తిస్తే యీ కాకిగోల యెందుకు బుట్టిందా అని—చదువుకున్న పిల్లను జేసుకుంటాన్నంటే 'ఓరి నీ ఖర్మమేమిరా? నీ బ్రతుకు నెందుకురా నాశనము జేస్తావు?' అని అంటారు"

"మీకు గూడ యీహితబోధ జరిగిందా?"

"నాకేమైన కొమ్ము లొచ్చాయా?" సుభద్ర కండ్లముందు తన కాలేజి వొక్క మారు తళుక్కున మెఱసింది స్త్రీలు యెంత చదివిన వానిని జేసుకొంటే అంత గౌరవమని భావిస్తారు. పురుషులేమో యెంత చదువు తక్కువ దానిని జేసుకుంటే అంత గౌరవమని భావిస్తారు గాబోలు. స్త్రీలకు యీ చదువు వద్దంటారు భౌతికశాస్త్రము, గణిత శాస్త్రము, స్త్రీలకేమి వుపయోగమని వాదిస్తారు స్త్రీలు యిల్లు చక్కబెట్టుకుంటే చాలదా అంటారు. ఆ వాదనలన్నీ నిజమైనవే గణిత శాస్త్రము, తదితర శాస్త్రాలు, కేవలము వుద్యోగాలిచ్చుటకే వుపకరిస్తున్నవా? అంతకన్న ఆ విజ్ఞాన ప్రపంచమునకు యెక్కువ విలువలేదా? మానవునియొక్క వాంఛ ఆకలి దీర్చుకొనుటయేనా? విజ్ఞానోపార్జన ప్రతి మానవునియందు నిబిడీకృతమైన వాంఛ మానవునియొక్క తెలివి తేటలనుబట్టి వసతులను బట్టి యీ వాంఛను తృప్తి పరచుకుంటాడు ఈ వాంఛకు లింగభేదము లేదు. ఇట్టి విజ్ఞానోపార్జన భిన్న రీతులుగ నుండవచ్చును కృషి జేయవలసిన మార్గములు వేరు గావచ్చును కాని ఆ మార్గములు స్త్రీలకు వెక్క ప్రత్యేక కళాశాలలు స్థాపించి జూపువరకు విజ్ఞాన ప్రపంచములో వీరికి గిరి శిఖరాలనందుకునే ప్రజ్ఞ నాస్తిజేసిన యెడల మానసికాభి వృద్ధి వీరిలో సంకుచితమైపోదు? చదువుకున్న స్త్రీలు డబ్బు వ్యయము జేయుదురనుట వితండవాదము. ఖర్చు జేయు వారికి చదువను బురఖా అవసరములేదు.

"సుభద్రా, యేమిటో దీర్ఘంగా ఆలోచిస్తున్నావు?"

"ఏమీ లేదండి"

* * *

మోహన్ ఆనాడే జీత మందుకున్నాడు "సునీతి యివిగో జీతపురాళ్లు. ఎలా పొదుపు చేస్తావో. నీ దీపావళి చీరగూడ యీ డబ్బులోనే కొనాలి."

"దీపావళి చీరేమిటండీ. సంక్రాంతి బట్టలకు కూడ దాచనూ! కాలేజీ రోజుల్లో అన్నీ తియ్యని మాటలే సునీతి జీవితము రోజాపూలపాన్పు. కోరిన వస్తువులకు కొరవ లేద

అవన్నీ ఆనాటి కబుర్లు. ఈ వయసులో సుఖపడక పోతే ముసలివారమైన తరువాత పొందుతారూ బ్రహ్మానందం? ఇంటివద్ద పదేకరాల రాబడి ఆడబడుచుల చీరెలకు సారెలకు, అత్తగారి ఖర్చులకు సరిపెట్ట మనండి ఇక్కడ మగము కాణి కాణికి పిసినిగొట్టు వారిలా ఖర్చుకు భయపడుదామా ''

" అమ్మయ్య, పూర్తి జేశావు సునీతీ, యెలాగూ నీవు బి. యస్. సి చదివావు? నేనేదో హోటలులో దింటూ మూడు సంవత్సరాలు గడుపుతాను. యం యస్ సి అనిపించు కుంటివా ఓ కాలేజిలో లెక్చరరువౌతావు వెలలేని రత్నాన్ని సరస్వతి దేవికి కానుక నిచ్చిన కీర్తి దక్కుతోంది నాకు ఏమంటావు లెక్చరర్ జీ? ''

" చాల్లెండి మీ వాదాలు సినీమాకు టైమైనది లేవండి" మోహన్ సినిమాకు బోవాల్సిందే సునీతి అలంకారము పూర్తిజేసుకొని హాలులోకి వచ్చింది ఇంకేముంది? ఒక చిన్న సైన్య మనవచ్చు కుర్చీలనిండా వున్నారు. సినిమాకు వెళ్లనివ్వక యీ గుంపు యెక్కడినుంచి వచ్చిందా అని విసుగుతో సునీతి అలాగే ద్వారమునకు జేరబడి నిలబడి పోయింది

" సునీతీ, సురేంద్ర నిన్ను అధ్యక్షురాలుగా నుండుటకు వొప్పుకొనమని, నన్ను రికమెండు జేయ మంటున్నాడు. ఇదేమిటో కాస్త వాడిగోలవిను

" చెప్పవోయ్ సురేంద్రా ఆమె వొప్పుకుంటే నాకేమి అభ్యంతరములేదు ''

" మా యూనియను ప్రారంభోత్సవము జరుప బోతున్నామండి మీరు విద్యావతులు గనుక, సంఘ సేవయనిన మీ దంపతుల కభిమానము గనుక, మా యూనియన్ తరపున మిమ్ములను అధ్యక్షిత వహించమని వేడుకొంటున్నాను"

"ఎప్పుడండీ సమావేశము?''

" రేపు సాయంకాలము ''

" రేపు వుదయాన జెబుతానండి ''

" సంతోషం. నిరుత్సాహపరచకండి '

అధ్యక్షుని వేట తేలికగా ముగిసినని సంతోషంగా వెళ్లి పోయాడు సురేంద్ర.

" ఏం సునీతీ, పాపంవాళ్ళ ప్రార్థన నేమి జేస్తావు? "

" అంతకన్నా నాకు పనియేమున్నది మరి? మొన్న మా స్త్రీల మీటింగు జరుగుతుంటే వీళ్లుజేసిన అల్లరి అంతింత గాదు నాలుగు అడిగి వెళ్లిపొమ్మని చెబుదామనుకొన్నాను గాని - రేపు మీరే చెప్పి వేయండి వీల్లేదని సినిమా కాలస్యమై పోయినది వీళ్ళ పుణ్యమాయని "

మరునాడు సురేంద్ర మోహన్ యింటికి వెళ్ళగానే మోహన్ వీల్లేదన్నాడు సునీతి అంగీకరించదని సురేంద్రకు తెలుసు మొన్న మొన్నటివరకు అతను, అనుచర బృందము ఆమె బండి చుట్టుజేరి 'మిస్. స్టైలో' అంటూ బండి యిల్లు జేరేవరకు మొఱిగేవారు ఇంతలోనే ఆమె అవన్నీ మరచి పోయి యుంటుందా! ప్లాను తారుమారైంది

"మోహన్, సుభద్ర నడిగి చూస్తాను ఆమేమంటుందో మాతో కాలేజిలో చదివింది మేము యూనియన్ల ప్రారంభోత్సవాల్లో యున్నాము గాని ఆమె యెప్పుడో డిగ్రీ బుచ్చుకొన్నది "

రామం యింటికి వెళ్ళి సురేంద్ర ' రామం, రామం ' అంటూ కేకవేశాడు సుభద్రచూచి సహపాఠిని ఆహ్వానించింది.

" వచ్చిన పని మీతో నేనండి కాని రామం వుంటే యెంతో బాగుండేది "

"ఏమిటి విషయము?'' వచ్చిన పని జెప్పాడు సురేంద్ర.

" మీకభ్యంతరము లేకపోతే ఆఫీసుకు వెళ్లి మీవారి పర్మిషను దెస్తాను "

" ఇదేమంత కాని పని గాబట్టి మావారి పర్మిషను గావాలీ సురేంద్రబాబు? నాకు వచ్చుటకిష్టములేదు "

" మీ అభ్యంతరము? "

" ఇవన్నీ పురుషులకు సంబంధించిన పనులని నా వూహ. మీకు కావలెనంటే భీష్మాచార్యులవంటి జగద్గురువులు సంఘ సేవకై జీవితాలను ధార పోసిన పురుషోత్తములు దొరకకబోరు యువతులు ప్రపంచ జ్ఞానము అట్టేలేని వారు భయపడుతు, సిగ్గుపడుతు అధ్యక్షస్థానాన్ని అలంకరించడము దేనికి చెప్పండి? "

# భిన్నాభిప్రాయాలు

"పురుషులకు సంబంధించిన పనులంటూ మీరు మీటింగులలో పాలిటిక్సులో యేమి జోక్యము కలిగించు కొనేట్లు లేదే మీరు కాలమెట్లు గడచుచున్నది? క్లబ్బుకైనా వెళ్ళుతారా?"

"క్లబ్బులంటే నాకసహ్యములేదు పదిమంది స్త్రీలు కలుసుకోవడానికి అది మంచి యేర్పాటేగాని నాకు వెళ్ళుటకు వీలుగాదు క్లబ్బు మా యింటికి రెండు మైళ్ళ దూరమున యున్నది నడిచి వెళ్ళలేను అద్దె బండియనిన పెద్ద ఖర్చు రామం జీతముతో యింత పెద్దఖర్చు వారిపై రుద్దడము నా కిష్టము లేదు"

"మీరు ప్రొద్దుబుచ్చడమెలా? ఇంటి పనులు జేసినా బోలెడంత కాలము మిగిలి పోతుందే?"

"మాలాంటి వారికి మహాత్ముని దివ్య సందేశముండనే యున్నది కదండీ నిర్మాణాత్మకమైన సంఘ సేవ జేయాలంటే—అజ్ఞానము, బీదరికము తాండవించే మన దేశంలో యెక్కడబడితే అక్కడే వీలౌతుంది మా యిల్లే ఒక చిన్న క్లబ్బు. రామం ఆఫీసుకు వెళ్లిన తరువాత మా యింటిచుట్టు నున్న నాలుగు కుటుంబాల స్త్రీలు వస్తారు. అంతా పేద వారే గనుక వారికి నా మిషను యిచ్చి వారికి కుట్టు నేర్పు చున్నాను ఒక్కొక్కరు నెలకు చిన్న చిన్న ఖర్చులకు సరిపడు డబ్బు సంపాదించుకొను చున్నారు. భర్తలు సంపాదించే దానికి వారి సంపాదన జేర్చి సుఖపడు చున్నారు. అదేగాక వారు కాలయాపనకై చేయు పొరుగింటి ముచ్చట్లను మాన్పించాను మా ప్రక్కింటి రమణయ్యగారి కూతురు పదిహేను సంవత్సరాలకే ముండమోసింది ఆ అమ్మాయిని ఆంధ్ర మెట్రికులేషను పరీక్షకు కోచింగు యిస్తున్నా ఇలా నాచేతనయిన సహాయం జేస్తు కాలము చాలా ఆనందముగ గడుపుచున్నాను"

"ఇంతకు మీరు వొప్పుకోనన్నారు ఈ రోజు అధ్యక్షునికై యెవరెవరిని బ్రతిమాలవలెనో!"

"బ్రతిమాలడ మెందుకు? అడిగితే ఆనందముతో వచ్చే వారు మన ప్రొఫెసర్లలోనే యున్నారు. వెళ్ళిపిలవండి"

* * *

రఘు గొప్పవారి బిడ్డ సరళ కాపురానికి వచ్చి రెండు నెలలైనది. పట్టణవాసపు హడావిడి నెరుగక, తల్లిదండ్రుల వద్ద నతిగోముగ బెరిగినదామె సరళ యెంత దయాస్వరూపిణో అంత పెంకి పిల్ల కాలేజి పిల్లలనుజేసుకుంటే యింటికి రచ్చకు అట్టే భేదముండదని భావించిన రఘుపతికి సింహద్వారము వైపుజూడని భార్య దొరికింది ఎవరు చూచిన అంత చక్కని సంసారము మరియొకటి లేదంటారు కాని రఘుముఖం జూస్తె తీరని అసంతృప్తి గోచరమౌతుంది దేనికి కొదువ?

"సరళమ్మా, యీ పూట గూడ అన్నము తినక పోతే అయ్యగారితో జెప్తా మరి నీయిష్టం"

"సీతమ్మా, నువ్వుగాని జెప్పితివా నేను ఊరెట్టుకు జస్తా నా జోలి నీ కెందుకు?"

"సినిమాకు యీ రోజు గాదన్నా రేపో తానం మానడం, అన్నం మానడం, ఏమిటమ్మా గొప్పోరింటి పడుచు జేయాల్సినపనేనా? చింపిరి జుట్టు జూస్తే ఆ బాబు గారి కెంత కోపమో దెలుసు గదా?"

"ఓస్! వారికి కోపమొస్తే నా కెంత భయం?"

సరళ మూర్ఖత్వాన్ని సీతమ్మ (దాది) యెన్నో విధాల కప్పిపుచ్చేది. సరళకు సీతమ్మకు వాదోపవాదాలు జరగడం రఘు వొక్కొక్కనాడు విన్నా పట్టించుకునే వాడుగాడు సీతమ్మ కొడుకు జ్వరంతో మంచ మెక్కినాడని విని ఆమె స్వగ్రామం వెళ్ళిపోయింది సరళకు ఆమె పెద్దలు యింటి పనులేమి నేర్పలేదు సీతమ్మ లేనందున ఇంటి పనులు జూచుకోవాలి, వంటజేయాలి. శుభ్రము విషయములో రఘును తృప్తిపరచడము కష్టము ఇల్లు అద్దమువలె నుండునట్లు సీతమ్మ యజమాని అభిరుచి నెరిగి తీర్చేది సరళకు గూడ యెన్నిమారులో జెప్పెడిదికాని సరళ ఆ మాటలను బట్టించుకోలేదు

ఒకనాడు రఘు బజారునుంచి పన్నెండు గంటలకు యిల్లు జేరాడు తన యిల్లో కాదో అనే సంశయము వచ్చేటట్లు సామానంత చెల్లా చెదరుగ వేసి యున్నది ఎక్కడ బట్టినా కాగితాలు, వార్తా పత్రికలు చీదర గలిగించు చున్నది సరళ యేమి జేస్తున్నదో చూద్దామని వంట యిల్లు జేరెను పొడుకట్టెలు మండిచస్తేగా ఎలాగో అన్నము వండినది కాని కూరలు జేసేదెలా. వస్తువులన్నీ చిందరవందరగ ఇంటి

నిండా పరచినట్లున్నవి మండు వేసవిలో యింటికి వచ్చే సరికి గృహిణి నిపుణతకు కోపము వచ్చింది రఘుకు

"సరళా, నీ తల్లి తండ్రులు పదహారు సంవత్సరాలు యింటిలో వుంచుకొని, చదువునేర్పించలేదు సరికదా వంట గూడ నేర్పలేదే ఇల్లుజూస్తే రైలుప్లాటు ఫారాన్ని కన్నా అధ్వాన్నంగా వున్నది. సీతమ్మ లేక పోతే ఈ యింటి గతే మిటో"

అసలు పొగతో కళ్లు చింతనిప్పులై పోయి భరించరాకు న్నవి. దానికితోడు రఘు మాటలు "మీకంత కష్టంగా వుంటే మావారి దగ్గరకు బంపి వేయండి నావల్లగాదీచాకిరి జేయను వంట జేసే సీతమ్మకున్న గౌరవము గూడ లేక పోయిన యీ యింటిలో నేను కాపురము చేయ్యాలని మా అమ్మ నన్ను పెంచలా" అన్నది

"మరిదేనికి పెంచారేమిటి? హద్దు మీరి మాట్లాడుతు న్నావుగాని"

"నేనేమి హద్దులుమీరి తిరుగలేదు. మీ మోహనరావు భార్యలాగ వేషాల బొమ్మలాగ వీధుల వెంబడి తిరుగలేదు నన్నెందుకలా యెంచుతారు?"

"ఈ యెడ్డి మృగము వేషాలు, పెంకిజవాబులకు యేమి ఫరవాలేదుగాని భర్త నన్నివిధాల సుఖపెట్టి వీధిలో నడిచి పోతే తప్పు!"

ఇట్టి వాదోపవాదాలు వారికీనాడు క్రొత్తగాదు మాట మాటకు జవాబు లిచ్చుట రఘు మనస్సుకు బాధ కలిగిస్తుం దని సరళ గమనించలేదు ఆమె లేత హృదయము ఆజ్ఞలకు లోబడదని, చల్లని స్నేహము పెంపొందించుకుంటే వారా నందంగా జీవించవచ్చని సైకాలజీలో ఫస్టుక్లాసు దెచ్చు కున్న రఘు గుర్తించలేక పోయాడు. సంసారములో శాంతి లేక పోతే యెంత సంపదున్నా యేమిలాభము?

కొన్ని మాసాలనుంచి రఘు ముఖములో గనుపించుచున్న విచార రేఖలను గుర్తించిన రాము మనస్సు కరిగి పోయినది. గృహస్థుడు గాబట్టి కొంతవరకు కారణము గూడ వూహిం చాడు. ఒకనాడు స్నేహితులు నది గట్టునజేరి యేదోకబుర్లు ప్రారంభించారు.

"ఎలాగున్నది రామూ నీ వుద్యోగము? మనము యిలా తీరుబడిగా కూర్చొని మాట్లాడుకొని అప్పుడప్పుడే సంవత్సర మయినది సుమీ"

"ఇంత మధురమైన సంవత్సరము నా జీవితములో గడ పలేదురా, కాలేజి విద్యార్థిగా నున్నపుడు సుఖంగా వుండే వాణ్ణేగాని యిదొక రకమైన ఆనంద జీవితము"

"అదృష్టవంతుడివి."

"నిన్ను నేనామాట మందనలేదా"

"ఆనంద మయుడివి గాబట్టి అదృష్టవంతుడవు కాని నేనెట్లవుతాను?"

"నీ యిల్లు బంగారముగాను, నీకు యేమిలోటనిరా యీ ఏడుపు?"

"కడుపు జించుకుంటే కాళ్లమీద బడుతుంది"

"రఘు, నీకు నేను పరాయివాణ్ణా? అసలు నీవింత బాధపడుటకు కారణమేమో నాకు దాచక చెప్పు"

"సరళకు నాకు వొక్క విషయములో గూడ పొత్తు గుదరడము లేదు. అది యెడ్డి మృగము. ఎప్పుడు అమ్మ, నాన్న ధోరణేదప్ప తన సంసారమనే మాటేలేదు పసిపిల్లా అలా బెంగెట్టుకోను? ఈ వేషాలంతా జూస్తే నాకేమో అనుమానంగా యున్నది"

"ఛీ, ఛీ, మొదటినుంచి నీ బుద్ధి యిలాగేయేడుస్తోంది. పల్లెటూరి పిల్లగాబట్టి నవనాగరిక లక్షణాలలవడి యుండవు. సంశయించి హింసిస్తున్నావన్నమాట!"

"హింసించడము కూడానా? నా మనస్సులోని వులుకు స్నేహితుడవు గాబట్టి నీతో అంటున్నాను"

రామం దీర్ఘంగా ఆలోచించ సాగాడు సుభద్ర వీరిరు వురి మధ్య స్నేహాన్ని పెంపొందించ గలదని నిశ్చయించు కొని రఘుతో జెప్పెను.

"అంతైతే అనుకోవడ మెందుకురా? ఒకరితో స్నేహము జేసేపాటి గూడానా?"

"ఒకే నీవు వ్యాపారములో దిగి శుద్ధ పశువ్వై పోయావు సైకాలజీ పూర్తిగా మరచిపోయావల్లే యున్నది సృష్టిలో స్నేహము వాంఛించని జంతువులు గూడ లేవు."

# భిన్నాభిప్రాయాలు

సరళ సుభద్రలీనాడు స్నేహితులు తరచు వొకరింటికొకరు రాకపోకలు సాగిస్తున్నారు సుభద్రకు రఘు వేయి నమస్కారాలు జెప్పుకుంటున్నాడు. వారిల్లిపుడొక స్వర్గధామం అప్పుడే సరళ యింటికి పేరంటానికి వెళ్లి వచ్చిన సుభద్ర భర్తకేవో కబుర్లు జెప్పుచున్నది

"అయితే సుభద్ర, వారి మధ్య యీ కీచులాటకు కారణమేమంటావు? ఆ వెధవ ఆమె శీలాన్నిగూడ శంకించాడు"

"మగవారికి చేతనైనపని అదొక్కటేనండీ. నేనుజూస్తు ను పల్లెటూరినుండి వచ్చే ధనవంతుల పిల్లలందరు ేమిుంచు యిదే ధోరణి ఇంటిలోని అమ్మమ్మలు ఈ పెంచుతారు పిల్లలు గోరిన వస్తువు లివ్వడము దప్ప ర్తులు నేర్పరు. పని నేర్పరు చదువుగూడ బాలికల ఎసారము. పిల్లలు పెంకి వారయి పోతారు వారికి జవాబులు అమ్మమ్మలు విని ఆనందిస్తారు భర్తలు ఎని సాధిస్తారు నిరసనంటే యేమిటో యెఱుగని బాలిక వొక్కమారు ఓ డజను ఆర్డర్లను భర్తవద్దనుంచి పొందగానే అన్నీకాదు పొమ్మంటుంది తెలివిగల మగవాడైతే నెమ్మదిగా నచ్చ జెబుతాడు భర్తల హక్కులని ప్రత్యేక ప్రపంచములో గిరిగే మీ మిత్రుడివంటి వారైతే ఆ బాలిక మన స్తత్వము గ్రహించలేదు మాటమాటకు వాదాలు, కలహాలు సరళ చాలా మంచిపిల్ల నేనేది నవనాగరికతా లక్షణమంటానో నావలెనే ఆమె చేయను ప్రయత్నము జేస్తున్నది ఆమెకున్న తెలివి తేటలలో నాకు సగము కూడా లేదు మరి నేడు యింకొకరికి జెప్పగలిగానంటే మీరు నా మనస్తత్వాన్ని గమనించి పెంచుతున్నారు. సునీతిని అందరు గౌరవిస్తున్నారంటే ఆమె భర్త ఆమె అభిరుచులకనుగుణంగా సంచరించుచున్నాడు వారు సుఖముగానున్నారు సునీతి విప్లవకారిణే వొక్కొక్కమారు ఆమె సంఘము యొక్క అవినీతిని బాహాటంగా గర్హిస్తుంది ఆమె భర్తను వొక్క యెదురు మాట జెప్పమనండి, మరునాడు సంఘమామెను కాకుల్లా పొడిచి వేస్తుంది మీ రఘుపతి గారికి జెప్పండి కాస్త తన కోపాన్ని తగ్గించుకోమని అప్పుడు వారికన్న సుఖజీవులుండరు"

★


బిడ్డల లివరు అండు స్ప్లీను వ్యాధులకు

## పాత్రుడుగారి బాలసంజీవిని

డాక్టరు పిల్లా పాపయ్యపాత్రుడుగారి "బాలసంజీవిని" నిజముగ అమోఘమైనది బిడ్డలకు సంభవించు లీవరు అండు స్ప్లీను వ్యాధులలో ప్రథమ దశయందుగాని, కాంప్లకేటెడ్ స్థితియందుగాని తప్పకుండ గుణమిచ్చును. నా వైద్యవృత్తియందును నా స్నేహితులలోను, బంధుకోటిలోను అనేకులు ఉపయోగించుటవల్లను "బాలసంజీవిని" యొక్క గుణాతిశయములు పరీక్షించుట కవకాశమేర్పడినది బజారులోగల యితర లివరు ఔషధములుగూడ యిదివరలో వాడి చూచితినిగాని "బాలసంజీవిని" వాడిన పిమ్మట పైవాటినెల్ల విసర్జించి దీనినే హెచ్చుగ వాడుచున్నాను అమోఘముగ నిట్టి మహదౌషధమును ప్రజోపయోగమునకు వినియోగించుచున్నందుకు పిల్లావారి వంశము స్తుతిపాత్రమైనది.

డాక్టర్ ఎన్ రామనాధన్‌గారు, L M P కావేరిపాకం

వివరములకు

డాక్టరు పిల్లా పాపయ్య పాత్రుడు & బ్రదర్సు,

నెం 11, దక్షిణమాడావీధి, మైలాపూరు, మద్రాసు 4

| కుంభకోణం బ్రాంచి | తిరుచినాపల్లి బ్రాంచి |
|---|---|
| నెం 7, సారంగపాణి కోవిల్, | నెం 15, పుగశై పిళ్లై వీధి, |
| తూర్పువీధి | తెప్పకొలం |

అన్ని మందుల షాపులలోను దొరకును